అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు : 04

భళా.. తారుష్ గీత పఠనంలో రెండు రాష్ట్రాల విజేత

ఫస్ట్ ప్రైజ్ అందుకుంటున్న తారుష్

- ఆరేళ్లలోనే అరుదైన ఘనత

హిందూపురం నవంబర్ 10 ప్రభాతవార్త

ఆరేళ్ల వయసులోనే అద్భుతమైన ఘనత వహించి.. గీతా పఠనం లో రెండు తెలుగు రాష్ట్రాల విజేతగా నిలిచి హిందూపురానికి వన్నెతెచ్చాడు సుంకు తారుష్. హిందూపురం మార్కెట్ యార్డ్ లో ప్రముఖ మండి మర్చంట్స్ వ్యాపారులు సుంకు బద్రినాథ్ మనవడు, సుంకు వెంకటేష్, అపూర్వల కుమారుడు స్థానిక యూరో కిడ్స్ స్కూల్ లో యూకేజీ చదువుతున్నాడు. అతి పిన్నవయసులో చదువుతోపాటు ఆధ్యాత్మిక జిజ్ఞాస కలిగిన తారుష్ స్థానిక డి బి కాలనీలో ఎస్. కె. నాగవేణి సారథ్యంలోని ప్రసన్న వేణి వేద మాలిక సంస్థ నందు రెండేళ్లుగా ప్రతిరోజు భగవద్గీత శ్లోకాలను నేర్చుకుంటున్నాడు. ఇటీవల చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ స్కూల్స్ జిల్లా స్థాయి కాంపిటీషన్లో ప్రథమ స్థానంలో నిలవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గీత పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 9న కడప నందు చిన్మయ మిషన్ నేతృతంలో జరిగిన గ్రూప్ఎ పోటీలో అద్భుతమైన ప్రదర్శనతో బాలుడు శభాష్ అనిపించుకున్నాడు. గీత 15 వ అధ్యాయంలో శ్లోకాలను చెప్పడమే కాకుండా వాటి అర్థాలను కూడా వివరించడంతో నిర్వాహకులు భళా.. అని అభినందిస్తూ విజేతగా ప్రకటించారు. అంతేకాకుండా త్వరలో పుణేలో జరగబోయే జాతీయ స్థాయి భగవద్గీత పోటీలకు ఎంపికయ్యాడు. గురు శిష్యులకు సన్మానం భగవద్గీత పఠనం లో రెండు తెలుగు రాష్ట్రాల విజేతగా నిలిచారన్న సమాచారం తెలుసుకుని బోధకులు నాగవేణి, చిచ్చరపిడుగు తారుష్ ను మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, జనసేన నాయకులు రాము సన్మానించి అభినందనలు తెలిపారు.

ముదిగుబ్బలో గంజాయి కలకలం

- మూడు కిలోల గంజాయి స్వాధీనం -14 మంది అరెస్ట్

గంజాయి నిందితులను చూపిస్తున్న ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్

ముదిగుబ్బ నవంబర్ 19 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో గంజాయి కలకలం చెలరేగింది సోమవారం పోలీసుల అకస్మిక తనిఖీలు సుమారు మూడు కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని 14 మంది యువకులను పోలీసులు అరెస్టు చేశారు వివరాల్లోకెళ్తే ముదిగుబ్బ గ్రామ శివారులోని కాకతీయ హోటల్ సమీపం లో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేయగా ఈ దాడిలో గంజాయి క్రీస్తున్న వారు. గంజాయి సేవిస్తున్న యువకులు కూడా పోలీసులకు పట్టుబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి వ్యాపారం పై ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల వరకు గంజాయి చొరబడడం పోలీసులకు పెను సవాలుగా మారిందని అధికారులు తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వారిలో ప్రధాన నిందితులు గా గుర్తించిన అనంతపురానికి చెందిన షికారి గోవిందు (38) వద్ద నుండి స్థానిక యువకులు నందకుమార్ సాయికుమార్ సాయి తేజ నవీన్ కుమార్ రెడ్డి గణేష్ తదితరులు కలిసి 18 వేలకు ఒక కిలో గంజాయి కొనుగోలు చేసినట్లు విచారణలో బయటపడింది కొన్న గంజాయిని తదుపరి దానిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ప్రతి ప్యాకెట్ కు 200 నుండి రూ 400 వరకు ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు ఈ గంజాయిని ఎక్కువగా 16 నుండి 22 సంవత్సరాల వయసు గల యువకులకు విక్రయించి వారిని గంజాయికి అలవాటు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు అరెస్ట్ అయిన వారి వివరాలు కుమార్ 34 సంవత్సరాలు ముదిగుబ్బ. మేకల సాయి తేజ 24 సంవత్సరాలు ఎస్సీ కాలనీ ముదిగుబ్బ. పోతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి 21 సంవత్సరాలు ఆర్ అండ్ బి బంగ్లా ముదిగుబ్బ. ముత్తన నగేష్ 24 ముదిగుబ్బ. షికారి గోవిందు 38 అనంతపురం టౌన్. ముష్టురు దాదా పీర్ 25 టీచర్స్ కాలనీ ముదిగుబ్బ. రామన్న గారి నిధి కుమార్ 19 సంవత్సరాలు ముదిగుబ్బ. మేకల నరేష్ 31 సంవత్సరం సెలీంబావి వీధి. సాకే పవన్ కుమార్ 21 ఎస్సీ కాలనీ ముదిగుబ్బ. చెన్నంపల్లి గణేష్ 19 సంవత్సరాలు దొరిగిల్ రోడ్డు ముదిగుబ్బ. తలసూరి ప్రవీణ్ కుమార్ నాయుడు 20 సంవత్సరాలు కస్తూరిబా కాలనీ ముదిగుబ్బ. వీరిలో 13 14 సంవత్సరాల వయసు గల బాల నేరస్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీటిపై చాలా రోజుల నుండి నిఘా పెట్టినట్లు డీఎస్పీ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో సీఐ శివరాముడు ఎస్సై ట్రైనింగ్ భువనేశ్వరి ఇతర పోలీస్ సిబ్బంది ఈ దాడిని నిర్వహించారు ముదిగుబ్బ పోలీసులను డిఎస్పి హేమంత్ కుమార్ ప్రశంసించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే గంజాయి. మటక. కార్డ్స్ బెట్టింగులు ఇటువంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చదువుల కోసం వస్తే పెనుసవాళ్ళు

ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న కళాశాల

కళాశాలను తనిఖీ చేసి ప్రభుత్వ భవనంలోకి కళాశాలను మార్చాలని అధికారులను ఆదేశిస్తున్న ఎమ్మెల్యే కందికుంట (ఫైల్ఫోటో)

- గిరిజన విద్యార్థుల గోడు పట్టించుకోని విద్యాశాఖ
- తరగతులు సిజి ప్రాజెక్ట్ ప్రభుత్వ భవనంలో నిర్వహించాలని ఎమ్మెల్యే కందికుంట ఆదేశించిన.. అమలు చేయని అధికారులు..
- సమస్యల సుడిగుండంలో గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ కళాశాల
- ప్రధాన రహదారి పక్కనే కళాశాల భయం.. భయంగా విద్యార్థులు

కదిరి, నవంబర్ 10 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నా.. క్షేత్రస్థాయిలో కొందరి నిర్లక్ష్యంతో విద్యార్థులకు శాపంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కదిరి రూరల్ మండలం గట్ల వద్ద ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో విద్యార్థినిలు భయం గుప్పెట్లో చదువులు కొనసాగిస్తున్న దుస్థితి నెలకొంది. కాలేజ్ మొత్తం చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. కాలేజీకి ప్రధానంగా కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యార్థినిలు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న పరిస్థితి నెలకొంది. రోడ్డు పక్కనే కాలేజీ ఉండడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందోనన్న భయంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ఇంటర్మీడియట్ విద్యార్థినిలు చదువులు కొనసాగిస్తున్న పరిస్థితి ఉంది. నిత్యం కదిరి నుండి హిందూపురం బెంగళూరుకు వాహనాలు రాకపోకలు ఉండడంతో ప్రధానంగా కాంపౌండ్ వాల్ లేకపోవడంతో నిద్ర లేకుండా రాత్రులు గడుపుతున్నారు. కాలేజీ వెనుక బాగాన మొత్తం అడివిని తలపించేలా కొండ ప్రాంతాలు ఉన్నాయి. కాలేజీలో మొత్తం 143 మంది విద్యార్థినీలు ఉన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నదంతో మరోవైపు రాత్రి వేళల్లో భయంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉన్నాయి. వాస్తవంగా తనకల్లు మండలం సిజి ప్రాజెక్టు వద్ద ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కాలేజీకి అనుమతులు ఉన్నప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంతో ఇక్కడ అద్దె భవనం తీసుకొని తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కాలేజీని సందర్శించి వెంటనే సిజి ప్రాజెక్టు ఉన్న భవనాలలో తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించి మూడు నెలలు అవుతున్న ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయుడు సమస్యను ఉన్నత స్థాయి అధికారుల తీసుకువెళ్లానని తెలిపారు. వసతులు కల్పించాలని ఇంటర్మీడియట్ బాలికలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సరిహద్దుల సర్వే

డి.హిరేహాళ్ నవంబరు10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఇరు రాష్ట్రాల విభాగంలోని మైనింగ్ లీజుల అంతర్రాష్ట్ర సరిహద్దులు తేల్చేందుకు సర్వే ఆఫ్ ఇండియా బృందం ఆధ్వర్యంలో లీజుల సరిహద్దుల గుర్తింపు సర్వే చేపట్టనున్నట్లు స్థానిక సర్వే బృందం సభ్యులు తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా, బళ్లారి జిల్లాల పరిధిలోని ఓబుళాపురం, హెచ్.సిద్దాపురం, మలపనగుడి గ్రామాల పరిధిలో ఉన్న ఓఎంసీ1, ఓఎంసీ 2, ఏఎంసి, వైఎం, బిఐఓపి, అంతరగంగమ్మ మైనింగ్ లీజుల్లో సరిహద్దులతో పాటు కర్ణాటక లోని తుమటి పరిధిలో ఉన్న టిఎన్ఆర్, బిఎంటి, హెచ్ఎం, బ్లాక్ గోల్డ్ మైనింగ్, బిఎంసి మైనింగ్ లీజుల్లో సర్వే ఆఫ్ ఇండియా బృందం సభ్యుల ఆధ్వర్యంలో సరిహద్దు రాళ్లు సర్వే చేపట్టడం జరుగుతుందని స్థానిక సర్వే బృందం తెలిపింది. ఆదివారం, సోమవారం గనులు లీజుల్లో సర్వేకు విరామం ప్రకటించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ శాఖ, గనులు భూగర్భ శాఖ, అటవీ శాఖ లతో కలిసి, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఆరు లీజుల్లో సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో కర్ణాటక కు చెందిన మూడు శాఖల అధికారుల బృందం ఈ సర్వేలో పాల్గొననున్నట్లు తెలిసింది. 2007 నుండి ఇప్పటివరకు బళ్లారి ఆర్ఎఫ్ పరిధిలోని ఆయా మైనింగ్ లీజులు సరిహద్దులు సర్వేకు స్థానిక సంస్థల ఆయా శాఖల తో పాటు త్రిసభ్య కమిటీ, సర్వే ఆఫ్ ఇండియా కమిటీ, సిఇసి కమిటీ లాంటి కమిటీలు ఏడు సార్లకు పైగా ఈ వివాదాస్పద మైనింగ్ లీజుల్లో విడతలవారీగా సర్వేలు నిర్వహించారు. లీజు గనుల్లో ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల విభాగంలోని సరిహద్దులు, బళ్ళారి రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల సర్వే వివాదం కు ఏ ఒక్క కమిటీ పూర్తిస్థాయిలో పరిష్కారం చూపలేకపోయాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటివరకు సాగిన సర్వేలన్నీ ఓఎంసీ గనుల యజమాని గాలి జనార్దన్ రెడ్డికి అనుకూలంగా ఇనుప గనులు లీజుల్లో సర్వే నిర్వహించారని సర్వే అనంతరం ఆయా సర్వే బృందాలు తయారు చేసిన సర్వే నివేదికలు సరైన అధ్యయనంచేసి అందివ్వకపోవడంతో సుప్రీంకోర్టు తిరిగి 6 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసి వివాదాస్పద ఇనుప ననుల్లో రీ సర్వేకు ఆదేశించింది. ఈ 6 మంది సభ్యుల కమిటీకి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిని చైర్మన్ గా నియమించి వివాదాస్పద లీజు గనుల్లో సర్వే పూర్తి చేసి నివేదికలు అందించాలని ఆదేశించడం జరిగింది.



సర్వే ఆఫ్ ఇండియా బృందం సర్వే చేపట్టనున్న ఓఎంసీ గనులు

సినీ నిర్మాత, పారిశ్రామికవేత్త జిఎం సురేష్‌కు...

జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నిక

- అభినందించిన, బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్ టీం

- సెక్రటరీగా విశ్వనాథ్, సభ్యులుగా గోరంట్ల వాసులు భక్తవత్సలం, జగదీష్‌లు

నియామక పత్రాన్ని అందుకుంటున్న చైర్మన్ సురేష్

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, నవంబర్ 10 ప్రభాతవార్త

సినీ నిర్మాతగా చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని చలనచిత్రాలతో పాటు షార్ట్ ఫిలింలు చిత్రీకరిస్తూ సందేశాత్మక చిత్రాలు నిర్మిస్తూ మరోవైపు పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొంది మరో కోణంలో తన సంపాదంలో కొంత భాగాన్ని పేద ప్రజల కోసం కేటాయిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులకు విద్యాసాయం, ఆలయాల నిర్మాణానికి విరాళాలు, అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులను గుర్తించి వారికి ఫీజులు కట్టి చదివించడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో జిఎం సురేష్ సేవలను గుర్తించిన రెడ్ క్రాస్ సొసైటీ రెడ్ కార్పెట్ వేస్తూ జిల్లా చైర్మన్‌గా ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం అవుతోంది. పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాలు నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర అబ్జర్వర్ రవిప్రకాష్ హాజరయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక ఇదే : పుట్టపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ముఖ్య ఆహ్వానితునిగా జిఎం సురేష్, విశ్వనాథ్, జిల్లా కార్యదర్శులుగా కొనసాగించడానికి కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా చైర్మన్‌గా జిఎం సురేష్, జిల్లా కార్యదర్శిగా విశ్వనాథ్, వైస్‌చైర్మన్‌గా పెదరాసు భక్తవత్సలం, కోశాధికారిగా కుమారస్వామిరెడ్డి, సభ్యులుగా జగదీష్, సల్మాన్ రాజు, డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ వెంకటరమణ, శివశంకర్‌రెడ్డి, మల్లికార్జున, కిషోర్‌బాబు, సంజీవ, లక్ష్మీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

శత జయంతి ఉత్సవ పర్యవేక్షణకు మంత్రుల కమిటీ రాక

పుట్టపర్తి, నవంబర్ 10 , ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయిబాబా శతజయంతోత్సవాలను విజయవంతం చేయడానికి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ మంగళవారం పుట్టపర్తికి రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న జిల్లా ఇన్చార్జ్ రెవిన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆర్థిక మంత్రివయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మల పర్యటనలు ఖరారయ్యాయి. మంత్రుల కమిటీ ట్రస్ట్ వర్గాలతో పాటు అధికార యంత్రాంగంతో పుట్టపర్తిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తగినసలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు కలెక్టర్ కార్యాలయంలో జయంతోత్సవాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కమిటీకి చైర్మన్ గా వ్యవహరిస్తున్న ఇన్చార్జి మంత్రి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయం నుండి ఉదయం 9:30 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక వాహనశ్రేణిలో ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ కు చేరుకోనున్నారు. అక్కడినుండి మంత్రుల కమిటీతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నెల 19న దేశ ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి కి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. శతజయంతోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను చేస్తోంది.

శరవేగంగా భగవాన్ సత్యసాయి

శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లు

- భక్తుల రద్దీ కనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శతజయంతి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాశస్తం కలిగిన భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శరవేగంగా కొనసాగుతున్నాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో శతజయంతోత్సవాలకు ప్రభుత్వం దాదాపుగా 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు నిధులను వెచ్చించి పనులను ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలియజేశారు. శ్రీభగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా వేస్ట్ గేట్ నుంచి ఒక కోటి 40 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. అలాగే తహసిల్దార్ కార్యాలయం నుండి బ్రాహ్మణపల్లి మీదుగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వరకు సీసీ రోడ్డు నిర్మించడంతోపాటు తారు రోడ్డు మరమ్మతులకు 2 కోట్ల 20 లక్షల రూపాయలు వెచ్చించి నట్లు తెలియజేశారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో 765 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణంను కోటి 40 లక్షలతో పూర్తి చేశామన్నారు. భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులతో ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ బాబా మానవాళికి అందించిన సేవలే స్ఫూర్తిగా శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. వై జంక్షన్ నుంచి పోలీసు పెరేడ్ గ్రౌండ్, పెట్రోల్ బంక్ వరకు 2కోట్ల 30లక్షల నిధులు మంజూరు కాగా పనులను ప్రారంభించడం జరిగిందని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ధర్మవరం నుండి కొత్తచెరువు వరకు మధ్యలో రోడ్డు మరమ్మత్తులు జరుగుతున్నాయన్నారు. సత్యసాయి రైల్వే స్టేషన్ నుండి గణేష్ సర్కిల్ వరకు దాదాపు తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డు మధ్యలో బటర్ ఫ్లై విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులతో పట్టణానికి ప్రత్యేక శోభను తీసుకురానున్నామన్నారు. చిత్రావతి నదిపరివాహక ప్రాంతంలో జోయాలుకాస్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో కోటి 20 లక్ష రూపాయలు వెచ్చించి చిల్డ్రన్స్ ప్లే ఏరియాతోపాటు పార్కు, వ్యాయామశాల, నీటి ఫౌంటెన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని ఈనెల 13వ తేదీన ప్రారంభించబోతున్నామన్నారు. వచ్చే పర్యాటకులకు అనువుగా15 లక్షల నిధులతో ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసి భోజన వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద నుండి దుర్గమ్మ గుడి వరకు చిత్రవతి సుందరీకరణ పనుల్లో భాగంగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్రెస్ హైవే రాజపుత్ సంస్థ ద్వారా సుందరీకరణ పనులను చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతినిలయం పడమటి గేట్ నుండి కమ్మవారిపల్లి చింతతోపు వరకు 63 లక్షలతో తారు రోడ్డు, కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద నుండి హారతి ఘాట్ వరకు తారు రోడ్డును విస్తరిస్తున్నామన్నారు. వీటికి 80 లక్షల రూపాయలు నిధులను వెచ్చించామని, తాత్కాలిక మరుగుదొడ్లను దాదాపు 200 నుంచి 300 వరకు అవసరమైన చోట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 75 లక్షల రూపాయలు వెచ్చించి పట్టణంలో సిసి రోడ్లు ఇప్పటికే నిర్మించడం జరిగిందన్నారు. భూగర్భ డ్రైనేజీ పటిష్ట పరచడంలో భాగంగా పాట్ హోల్స్ ను నూతనంగా నిర్మించడం జరిగిందన్నారు. ఆర్టీసీ డిపో వద్ద పార్కును ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఎనుములపల్లి రోడ్డులో నిర్వహిస్తున్న మార్కెట్ ను ప్రజలకు అనువుగా ఉండే విధంగా వేరొక చోటికి మార్చి 25 లక్షల రూపాయలు వెచ్చించి నూతనంగా నిర్మించబోతున్నామన్నారు. ఏనుములపల్లి ట్యాంక్ బండ్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. భగవాన్ సత్య సాయి బాబా చూపిన మార్గంలో తమ కుటుంబం పయనిస్తుందనీ, బాబా చలువతో తమ కుటుంబాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా తమ కుటుంబ సమస్యగా పరిగణించి సమస్యలను పరిష్కరించేందుకు తాము శాయ శక్తులకు కృషి చేస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి , సంక్షేమం తమ ప్రభుత్వంకి రెండు కళ్ళ వంటివని వాటిని సమాంతరంగా ప్రజలకు పంచడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది భక్తులు దైవంగా కొలిచే సత్య సాయి సేవ స్ఫూర్తిని చాటేలా శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్లె తెలియజేశారు.

మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేసింది జగన్ ప్రభుత్వమే

ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ప్రారంభం

ధర్మవరం ఐసీడీఎస్ లో ఆగని వర్గపోరు...!

గుంతకల్ రైల్వే డివిజన్ అభివృద్ధి పనులకు సహకరిస్తాం..

పిపిపి విధానాన్ని రద్దు చేసే వరకు వైసిపి పోరాడుతుంది

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

రాయలసీమ వైతాళికుడు పప్పూరి రామాచార్యులు

4 >>

ఉత్తమ కార్యకర్త సర్టిఫికెట్ అవార్డును అందుకున్న రెవెన్యూ కాలనీ ఇంచార్జ్ సునీల్

కళ్యాణదుర్గం అక్టోబర్ 10, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ కాలనీ వార్డ్ ఇంచార్జ్ సునీల్ కుమార్ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త అవార్డును అందుకున్నారు. రెవెన్యూ కాలనీలో ప్రజలు ఎవరు ఫోన్ చేసినా వెంటనే స్పందించి వారి సమస్యలు తీర్చడంలో సునీల్ కుమార్ ప్రజల మండలాలను కూడా అనుకున్నారు. వార్డులో వీధి దీపం వెలగలేదన్న, తాగునీరు సరఫరా కాలేదన్న, డ్రైనేజీలు శుభ్రపరచడం లేదని ఎవరు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సమస్యలు తీర్చడంలో సునీల్ కుమార్ కృషి చేశారని, స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆశీస్సులతో ఉత్తమ కార్యకర్తగా నారాలోకేష్ చేతులమీదుగా అందుకోవడం హర్షనీయమని వార్డుప్రజలు పేర్కొన్నారు. యువనేత నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని సర్టిఫికెట్ గ్రహీత సునీల్ పేర్కొన్నారు.

ఏడుగురు పేకాట రాయుల్లు అరెస్ట్

కంబదూరు, నవంబర్ 10, ప్రభాతవార్త

కంబదూరు పోలీస్స్టేషన్పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడి చేసి సోమవారం ఏడుగురు పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేశారు. ఎస్ఐ లోకేష్ కథనంప్రకారం నూతిమడుగు గ్రామశివారుప్రాంతాల్లో పేకాట ఆడుతున్నారన్న పక్కాసమాచారంతో తామూఅక్కడికిచేరుకొని దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8500 నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టుకు తరలించినట్లు ఎస్సై లోకేష్ వెల్లడించారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త

ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న దళిత సంఘం

కళ్యాణదుర్గం రూరల్ మండల పరిధిలోని మల్లి పల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కాలనీకి ఆనుకుని ఉన్నటువంటి గ్రామకంఠం భూమిలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించాలని కాలనీ వాసులు అంతా కలిసి నిర్ణయించుకున్నారు. పనులు మొదలుపెట్టడంతో, ప్రస్తుతం గ్రామంలోకూడాలేని ఒక అగ్రకుల కుటుంబం అడ్డుకుని, ఈ భూమి మాది అని, ఎటువంటి డాక్యుమెంట్లు కూడా లేకపోయినప్పటికీ ఎస్సీ కాలనీ వాసులపైదౌర్జన్యం ప్రదర్శిస్తూ,విగ్రహ ఏర్పాటుపనులు అడ్డుకుంటున్నారన్నారు. ఆదాయపన్నులు చెల్లించే అగ్రకుల కుటుంబానికి గ్రామకంఠం భూమి ఏ విధంగా వస్తుందో వారికే తెలియాలని అగ్రవర్ణాల ఆధిపత్యంపై చర్యలుతీసుకోవాలని ఆర్డీవోను కలిసి వినతి పత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి నాయక్, దళిత జన జాగృతి అధ్యక్షుడు రాజు, మల్లిపల్లి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి రోడ్డుకు అడ్డంగా రాళ్లు

ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత

కనేకల్ నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రమాదంగా మారిన మలుపు

కనేకల్ మండలం నుండి దర్గా హోన్నూరు గ్రామానికి వెళ్లడానికి మాల్యం నుండి వెళ్ళవలసి ఉంది. దర్గాహోన్నురులో ప్రసిద్ధి గాంచిన పురాతనమైన వన్నూరువలి తాత దర్గా ఉన్నది.మాల్యం నుండి దర్గాహోన్నూర్ వెళ్లవలసిన దారిలో మాల్యం పెట్రోల్ బంక్ దగ్గర టీ క్రాస్ నందు రోడ్డుకు అడ్డంగా రాళ్లు వేశారు కానీ తీయడం మరిచిపోయారు. ప్రతిరోజు కనేకల్లు నుండి హోన్నూరుమీదుగా బళ్లారికి వందలమంది ద్విచక్ర వాహనాలు,కార్లు, ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణం చేస్తుంటారు.సోమ మంగళవ్నార రెండు రోజులు పాటు దర్గా హోన్నూరు వలి జాతర చాలా వైభవంగా జరగుతుంది. హిందూ ముస్లిం అనేభేదాభిప్రాయాలు లేకుండా దర్గా హోన్నూరు జాతరలో వేలలో ప్రజలుపాల్గొంటారు.దర్గాకు వెళ్లేవారు రాత్రిపగలు ద్విచక్ర వాహనాలు ద్వారావెళుతుంటారు. కొద్దిగా ఆదమరుస్తే ప్రమాదము జరిగే అవకాశం ఉంది. ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు మేల్కొని దానికన్నా ప్రమాదాలు జరగక ముందే రాళ్ళను తొలగించి ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

లోకేష్ చేతులు మీదుగా ఉత్తమ కార్యకర్తగా ప్రశంసా పత్రం అందుకున్న బజ్జన్నగౌడ

బ్రహ్మసముద్రం, నవంబర్ 10 ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కళ్యాణ దుర్గం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో పార్టీ బలోపేతానికి మండల స్థాయి, గ్రామస్థాయిలో ఎనలేనటువంటి కృషిచేసిన కొంతమందికి తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రం లోకేష్ చేతులమీదుగా ఎమ్మెల్యేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో అందజేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రహ్మసముద్రం మండల ఐ టీడీపీ అధ్యక్షుడు బజ్జన్నగౌడ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. మీ వంటి చురుకైన కార్యకర్తల సహకారంతో ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా ఒక కోటికి పైగా సభ్యత్వాలను నమోదు చేసి పార్టీ రికార్డ్ సృష్టించింది కొత్తగా చేపట్టిన సభ్యత్వాల నమోదులో రెఫెరల్ ద్వారా ఎక్కువ మందిని పార్టీకి సభ్యులుగా చేర్పించిన మీ కృషిని అభినందిస్తూ తెలుగుదేశం పార్టీ మీకు ఈ ప్రశంస పత్రాన్ని అందిస్తుందని నారా లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఐ టీడీపీ మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

12న ప్రత్యేక విద్యుత్ అదాలత్

గుంతకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 12న మధ్యాహ్నం 3 గంటలకు ఆలూరు రోడ్డులోని విద్యుత్ భవన్ వద్ద ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.పద్మనాభప్పిళ్ళై సోమవారం తెలిపారు. గుత్తి డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలోని డి1, డి2, రూరల్, వజ్రకరూరు, గుత్తి సబ్ డివిజన్ పరిధిలోని పెద్దవడుగూరు, పామిడి, గుత్తి మండలాలకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలపై వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

లేపాక్షి, నవంబర్ 10 ప్రభాతవార్త

శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి వీరభద్ర ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని దుర్గాదేవి వీరభద్రస్వామి పాపనాశేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్కుమార్లు స్వామివార్లకు ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా పాపనాశేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. లేపాక్షి వీరభద్ర అన్న ప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సత్యసాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు సామూహిక సీమంతం

చిలమత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

గర్భవతులకు సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీభగవాన్ సత్యసాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం గర్భవతులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి, భజన కార్యక్రమం చేపట్టారు. తదుపరి ఎల్ఐసి నరసింహారెడ్డి గర్భవతులకు తాంబూలం, పసుపు, కుంకుమ, చీరలు, పండ్లు తదితర వాటిని పంపిణీ చేశారు. అనంతరం బిసి కాలనీ లక్ష్మీపతిరెడ్డి అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు ఆరోగ్యసంరక్షణ, పోషకాహారం తీసుకోవడం, కాన్పుకు ప్రభుత్వాసుపత్రికే వెళ్లడం తదితరవిషయాల గురించి సిహెచ్ఓ జయచంద్రకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది, శ్రీసత్యసాయిబాబా ట్రస్టు సభ్యులు, ఎంఎల్హెచ్పిలు, ఆరోగ్యకార్యకర్త మహేష్, ఆశాకార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిదండ్రులు కాలం చెల్లి... అనాథలుగా ఆ ముగ్గురు పిల్లలు

-మంత్రి సవితమ్మ ఆదేశాలతో...ఆపన్న హస్తం అందించిన పాలసముద్రం తెలుగు తమ్ముళ్లు

గోరంట్ల, నవంబర్ 10 ప్రభాతవార్త

అనాథలైన పిల్లలకు ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నేతలు

పేద కుటుంబంలో జన్మించడం పాపమా చిన్న వయసులోనే తల్లి తండ్రి మరణించి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారడం శాపమా అంటూ పాలసముద్రం గ్రామస్తులు మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పాలసముద్రం గ్రామంలోని హరిజనవాడకు చెందిన రామాంజనేయులు, రామాంజినమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. అయితే గత రెండు సంవత్సరాల క్రితం ఇంటి యజమాని రామాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుండి మృతుని భార్య రామాంజనమ్మ తన పిల్లలతో కలిసి రోజువారి దిన కూలి ద్వారా జీవనం సాగిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ పిల్లల పాలిట శాపమై తల్లి రామాంజనమ్మ అకస్మాత్తుగా మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. సమాచారం తెలుసుకున్న మంత్రి సవితమ్మ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులను ఆ కుటుంబం వద్దకు పంపి ఆర్థిక సాయం అందజేసి మీకు తప్పకుండా అండగా ఉంటామని మంత్రి నుండి మీకు సహాయ సహకారాలు ఉంటాయని ఆ పిల్లలకు భరోసాన్ని ఇచ్చి మృతురాలి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం అనాథలుగా మారిన ఆ పిల్లలకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, మనోహర్, ఇర్షాద్, జై చంద్రారెడ్డి, సన్నీ, గంగాధర్, మూర్తి తదితరుల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, మల్లికార్జున, జయరాం, మండ్లి నాగప్ప, ఇల్లూరి నరసింహ, లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

చెట్లు ప్రగతికి మెట్లు... కోనో కార్పస్ మహా డేంజర్

- ప్రజల ప్రాణాలు కాపాడవలసి నరైల్వే హాస్పిటల్ లో దర్శనమిస్తున్న కోనో కార్పస్ - రైల్వే స్టేషన్ దగ్గర ఆ చెట్ల క్రింద కూర్చుంటే యమ డేంజర్..

గుంతకల్లు రైల్వే, నవంబర్ 09, ప్రభాత వార్త :

రైల్వే హాస్పిటల్ ప్రాంగణంలో కోనో కార్పస్ చెట్లు

గుంతకల్ రైల్వే ప్రాంగణంలో విరివిగా కనిపించే కోనో కార్పస్ చెట్లు అదిక్రంగా కనబడుతున్నాయి. ఈ చెట్టుపై పిట్ట కూడా వాలదు చూడడానికి ఆకర్షణీయంగా ఉన్నా గాలి పిలిస్తే మాత్రం విషయమే. ఈ చెట్టు ఆక్సిజన్ తీసుకొని కార్బన్ డయాక్సైడ్ ను వదులుతుంది. ఈ చెట్లు ఇప్పటికే పలు దేశాల్లో కలవరపడుతుంది. చెట్లు ప్రగతికి మెట్లు చదువుకున్నాం కానీ ఆక్సిజన్ ప్రసాదించే మహా ప్రసాదాలు అని కొనియాడం కానీ ఈ చెట్టు మాత్రం మానవ మనుగడకు ఎసరు పెట్టేలా ఉంది. పర్యావానికి హాని చేసి చెట్లు కూడా ఉన్నాయని అవి కోనో కార్పస్ చెట్టు అని రుజువు చేశాయి. వీటిపై పరిశోధన చేసిన శాస్త్రవేత్తలు ఈ చెట్లు చేసే చేటు చూసి నివ్వెర పోయారు. ఈచెట్లుపెంచితే పర్యవనం నాశనం అవుతుందని హెచ్చరించారు. పక్షులు కూడా వాలని చెట్లను ప్రపంచ దేశాలు పలు రాష్ట్రాలు ఇప్పటికే నిషేధించాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ చెట్లు విరివిగా గుంతకల్ రైల్వే స్టేషన్ ప్రాణం ప్రాంగణంలో అధికంగా ఉన్నాయి. రోడ్లపై అందంగా ఉండాలని ఉద్దేశంతో డివైడర్లకు ఫుట్పాత్ పైన ఈ చెట్లను నాటారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లిన హాస్పిటల్ కి వెళ్లిన, పలు కాలనీలు, రైల్వేస్టేషన్లలో ఈచెట్లు గుంపులు గుంపులుగా దర్శమిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో కోనోకార్పస్చెట్లపై నిషేధంవిధించాయి. ఎంతోమంది పర్యావరణవేత్తలు ఈ చెట్లపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చెట్టు వల్ల కలిగే ముంపు అలాంటిది. శంకు రూపంలో పచ్చగా అందంగా ఆకర్షణంగా ఉండే కోనో కార్పస్ ఎక్కువగా ఉష్ణ మండల ప్రాంతంలో కనిపిస్తుంది. ఈ చెట్టు ఉప్పు నీటిని తీసుకునే సామర్థంఉంది అందమైనరూపం ఎప్పుడు పచ్చగా ఉండడం వల్ల ప్రపంచాన్ని ఆకర్షిస్తుంది.కోనో కార్పస్ మొక్కలు పర్యావరణవేత్తలు కాదు మనుషులు ఆరోగ్యం పైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశోధనలో తేలింది. ఇది సాధారణంగా సంవత్సరంలో రెండుసార్లు వికసిస్తాయి వీటి పుప్పడి చిన్న పరిమాణంలో ఉండటం వలన గాలిలో సులభంగా కలిసిపోతుంది. ఆ రేణువులను గాలిలో పాటు పీల్చినప్పుడు పేల్చి నప్పుడు జలుబు,దగ్గు,ఉబ్బసం, ఎలర్జీలు వస్తాయి. శ్వాసకోశ బాధతో బాధపడేవాళ్లు పిల్లలు వృద్ధులపై తీవ్రంగా ఉంటుందని ఇవి అనుకూలం కాదు వీలైనంత త్వరగా ఈ చెట్లను నరికివేసి వీటి స్థానంలో కొత్త మొక్కలు నాటుకుంటే మంచిదని పర్యావరణవేత్తలు.

పరిసరాల పరిశుభ్రత దినచర్యలో భాగం కావాలి

-మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్

గుంతకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్ అన్నారు. సోమవారం శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో సామాజిక పరిశుభ్రత, పురమిత్ర యాప్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కమీషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం భద్రంగా ఉంటుందన్నారు. సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ప్రజలకు పురపాలక సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం పురమిత్ర యాప్ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. పౌర సేవలను సులువుగా పొందేందుకు యాప్ ఉపయోగపడుతోందన్నారు. 122 పురపాలక సేవలు ఈ యాప్ ద్వారా పొందవచ్చన్నారు. అంతకు ముందు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రఘు, డాక్టర్ సరిత, స్వచ్ఛంద కార్పోరేషన్ అనంతపురం ఐఈసి కోఆర్డినేటర్ వెంకటేష్లు పరిశుభ్రత ప్రాముఖ్యతపై మాట్లాడారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్రెడ్డి, కార్యదర్శి ముస్తాక్అహ్మద్, అనిల్, ప్రవీణ్, ఏఎన్ఎంలు, జిఎన్ఎంలు, అధ్యాపకులు బశెట్టి క్రిష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారానే జరగాలి

-ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య

-ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ, నేరాలపై అధికారులతో సమీక్ష

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

సమీక్ష నిర్వహిస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎం.శ్రీరామ్

మద్యం దుకాణాల్లో అమ్మకాలు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారానే జరగాలని ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ కొనగోలుదారులకు కూడా అవగాహన కల్పించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య ఆదేశించారు. సోమవారం ఆయన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎం.శ్రీరామ్తో కలిసి ఉరవకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, సబ్ ఇన్స్పెక్టర్ వీరస్వామితో ఎక్సైజ్ నేరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య మాట్లాడుతూ మద్యం కొనగోలుదారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ను ఆన్డ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొని కన్స్యూమర్ ఫీచర్ ద్వారా తాము కొన్న మద్యం బాటిల్పై ఉండే క్యూఆర్ కోడ్ను స్కాన్చేసి స్వయంగా మద్యం బాటిల్ ప్రమాణాన్ని నిర్ధారించుకోవచ్చని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా మద్యం బెల్టు షాపులు నడుస్తుంటే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని నియంత్రించాలని, కర్నాటక మద్యం అక్రమ రవాణాను అరికట్టడానికి తనిఖీలు ముమ్మరం చేయాలని డీసీ ఆదేశించారు.

చౌకధాన్యపు డిజిటల్ త్రాసులను పరిశీలించి సర్టిఫికెట్ అందించిన అధికారులు

బెలుగుప్ప, నవంబర్ 10 ప్రభాతవార్త

చౌకధాన్యపు డిపోదారులకు సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు

బెలుగుప్ప మండల పరిసర గ్రామాల ప్రభుత్వ చౌకడిపోలలో వాడుతున్న డిజిటల్ త్రాసులను గుంతకల్ డివిజన్ లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వైజీ శంకర్ తనిఖీ చేసి సీలు వేసి ఆన్లైన్ సర్టిఫికెట్స్ జారీ చేశారు. మొత్తం ప్రభుత్వం చౌక డిపోలు 39 కాగా వాటిలో 37 హాజరైనట్లు ఆయన తెలిపారు. ఇందులో సిబ్బంది ప్రకాష్ బాబు, షంషేర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నివేశన స్థలాల కోసం సిపిఐ ధర్నా

గుత్తి, నవంబర్ 10 ప్రభాతవార్త

తహశీల్దార్కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అర్హులైన నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాలు కేటాయించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రామదాసు డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 122-సిలో ఉన్న 35 ఎకరాల విస్తీర్ణంలో ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజుయాదవ్, వెంకటరాముడు, నరసింహయ్య, నజీర్, రజాక్, రామంజి, సురేష్, మహమ్మద్, డేనియల్, రామకృష్ణ, గోపాల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు లో ప్రజా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ మాజీ ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టనున్న ర్యాలీకి సంబంధించి ప్రజా ఉద్యమ పోస్టర్లను మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయతిప్పేస్వామి, ఆవిష్కరించారుఈసందర్భంగా వైసీపీ నాయకులు మాజీఎంపీ తలారిరంగయ్య మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం పేరిట ఈ నెల 12న నిరసన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు, దుర్మార్గ చర్యలపై ప్రజలపక్షాన "వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 12న కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్మెస్ హనుమంతరాయుడు, ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ,డి తిప్పేస్వామి, గోళ్ళ సూరి, బోయ వీరాంజనేయులు, కౌన్సిలర్ లక్ష్మన్న, సర్పంచ్ గంగాధర, తలారి రాజ్ కుమార్, మహాబలి, టైలర్ వన్నూరు స్వామి, లింగప్ప, రామంజి యాదవ్,యాటకల్లు రాందాస్, జింకల నాగరాజు, రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కళ్యాణదుర్గం పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు నివ్వండి

మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త

మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం పురపాలక సంఘం ఇంచార్జ్ చైర్మన్ గా నియమితులైన వైస్ చైర్మన్ పూజారి తిమ్మప్ప సహకారంతో పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలని కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. కల్యాణదుర్గం పురపాలక సంఘంచైర్మన్గాఇన్చార్జి బాధ్యతల నుతీసుకున్న పూజారితిమ్మప్పకు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో 24 వార్డుల పరిధిలోని ప్రజలకు కనీస సౌకర్యాలైన తాగునీరు డ్రైనేజీల నిర్మాణం తదితర పనులనుచేపట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణాభివృద్ధిపై తన వంతు కృషి చేస్తున్నారన్నారు రాబోవు రోజులలో అభివృద్ధి పనుల వేగం పుంజుకుని పదవీకాలం ముగిసే లోపు కళ్యాణదుర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన పూజారి తిమ్మప్ప తన తోటి సభ్యుల సహకారంతో అభివృద్ధి చేపట్టాలని సూచించారు పదవి బాధ్యతల స్వీకార కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ చైర్మన్ వై పి రమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్ వలి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసమర్థులకు అధికారం ఇచ్చినందునే కళ్యాణదుర్గంలో కుంటు పడిన అభివృద్ధి

- ఎమ్మెల్యే సహకారంతో ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగిస్తాం - నూతన ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన హరిజన తిమ్మప్ప

ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ గా ప్రభుత్వ ఆదేశాలను అందజేస్తున్న కమిషనర్,బాధ్యతలు స్వీకరిస్తున్న ఇంచార్జ్ చైర్మన్ హరిజన తిమ్మప్ప , విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి చైర్మన్ తిమ్మప్ప

కళ్యాణదుర్గం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

03ATP10_03ATP10.qxd 10-11-2025 PM 11:15 Page 1

దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కలెక్టరేట్ (పీజీఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ అనిల్‌ని కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాల నుంచి దివ్యాంగులకు సంబంధించి బ్యాక్లా గ్ పోస్టులను ఇంతవరకు మంజూరు చేయలేదు, వెంటనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులలో నాలుగు శాతం రిజర్వేషన్ ప్రకారం అన్ని శాఖలలో ఉద్యోగాలను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, నగర కార్యదర్శి షర్బునీషా, వికలాంగుల సహాయకుడు సుధాకర్, జయమ్మ, నాగభూషణం, రుణాల కోసం అప్లై చేసుకున్న ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం

పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

స్థానిక ఎస్వీ డిగ్రీ, అండ్ పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రదర రెడ్డి ఆదేశాల మేరకు బి.యాలేరు గ్రామ సర్పంచ్ ఎ.రేణుకమ్మ ఆధ్వర్యంలో జాతీయ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఇందు లో భాగంగా మొదటి రోజు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వాలంటీర్లు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళి, హెచ్. ఎం. చెన్నారెడ్డి. పి.ఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన కూలీలను పరామర్శించిన టిడిపి నాయకులు

గాయపడిన వారిని పరామర్శిస్తున్న టిడిపి నాయకులు శ్రీధర్‌బాబు

బుక్కరాయసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామానికి చెందిన దినసరి కూలీలు అనంతపురం జిల్లా కేంద్రంలో పనులు ముగించుకొని తిరిగి కొర్ర పాడు గ్రామానికి ఆటోలో వస్తుం డగా రెడ్డిపల్లి గ్రామసమీపంలోకి రాగానే తాడిపత్రి నుండి అనంతపురం వస్తున్న లారి ఆటోను డీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న దినసరి కూలీ లు పవన్,వెంకటేష్,కాంచన, లక్ష్మిదేవి, రామ్ రాజ్, లక్ష్మినా రాయణ, లక్ష్మిపతి, జానకి కి గాయాలు కావడంతో వారిని ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శిం చారు.కొందరి పరిస్థితి విషమించడంతో మెరుగైయిన వైద్యం కోసం వారి సొంత ఖర్చులతో సవేరా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సచేయిస్తు న్నారు.గాయపడిన వారికి ఆర్థిక సహాయ అందజేశారు.

గుమ్మఘట్ట ఈశ్వరయ్యకు డాక్టరేట్ రావడం అభినందనీయం

ఈశ్వరయ్యను సన్మానిస్తున్న నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 10 ప్రభాతవార్త

జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా, సామాజిక సేవకునిగా గుర్తింపు పొందిన గుమ్మఘట్ట ఈశ్వరయ్యకు డాక్టరేట్ రావడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల ఆసియా, అంతర్జాతీయ కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో విశేష సేవలు అందించి డాక్టరేట్ పొందిన గుమ్మఘట్ట ఈశ్వరయ్యను సోమవారం పలు సంఘాల నేతలు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు శాంతరాజ్, అడ్వకేట్ నీలం ఆంజినేయులు, రిటైర్డ్ ఆర్మీ అధికారి వేణుగోపాల్, మాల మహాసభ రాష్ట్రాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంబదూరు ముత్యాలప్ప, పలు సంఘాల నేతలు భూపాల్, నాగరాజు, వెంకటనారాయణ, ముత్యాలప్ప, చెన్నకేశవులు, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలును ఉల్లంఘించిన వెంచర్లు యజమానులపై చర్యలు తీసుకుంటాం..! తహశీల్దార్ లక్ష్మినాయక్

వార్త ప్రభావం

తహశీల్దార్ లక్ష్మినాయక్

ఆత్మకూరు నవంబర్ 10 ప్రభాతవార్త

మండలంలో గల గ్రామాల్లో వెలసిన వెం చర్లకు ప్రభుత్వ అధికారుల నుండి సంబంధిత అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ లక్ష్మినాయక్ తెలిపారు. సోమ వారం వార్త దినపత్రికలో "గ్రామాలకు పాకిన రియల్‌ఎస్టేట్ సంస్కృతి చోద్యం చూస్తున్న అధికారులు" అనే శీర్షిక ప్రచురితమైంది. తహశీల్దార్ స్పం దించి పి.యాలేరు, వడ్డిపల్లి,ఆత్మకూరులో వెంచర్లు ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి రాలేదని,ప్ర భుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లును నిర్వహణ చేస్తే చర్యలు తీసుకుం టామని తెలిపారు. వెంచర్లను పర్యవేక్షణ చేసి వాస్తవా లను తెలుసుకొని వెంచర్ల యజమానులు అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకు ం టామన్నారు.వెంచర్ల నిర్వహకులు సంబం ధిత అనుమతి పత్రాలను తీసుకొని వచ్చి తనను సంప్రదించే విధంగా చూడాలని విఆర్ఓను ఆదేశించారు.

నేటి నుంచి ఆధార్ సెంటర్ ప్రారంభం

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు నేటి నుంచి ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మంగళవారం నుంచి ఆధార్ సెంటర్ ప్రారంభిస్తున్నామని ఇక నుంచి స్పెషల్ డ్రైవ్ ఆధార్ సెంటర్ ద్వారా ప్రతి వారం మండల పరిధిలోని పంచాయితీ కేంద్రాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, ఎంఈఓ నరసింహరాజు, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏపిఓ భాగ్యలక్ష్మి, మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

నాసిరకం సరుకులను అందజేస్తున్న టెండర్ దారులను రద్దు చేయాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

కెజిబివి పాఠశాలలు (32), అంబేద్కర్ గురుకుల పాఠశాలలు(16) నాసిరకం సరుకులు, చికెన్, పాలు అందిస్తున్న టెండర్‌దారులను టెండర్‌ను రద్దు పరచాలని జిల్లా కలెక్టర్‌ను సోమవారం గ్రీవెన్స్‌లో దండోరా నాయకులు డా.హెచ్.అక్కులప్ప మాదిగ విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎపిఎస్‌డబ్ల్యూఆర్ కణేకల్, కొర్రపాడు, ఉరవకొండ, కురుగుంట, కెజిబివి, కంబదూరు, బ్రహ్మసముద్రం, యల్లనూరులలో టెండర్ దారులు నాసిరకం సరుకులను పంపిణీ చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు అందించిన సమాచారం మేరకు మేము తెలియజేస్తున్నామన్నారు. ఆయన తోపాటు ఇతర దండోరా నాయకులు ఉన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

జేఎన్టీయూ పరిధిలో ఉన్న బిటెక్, ఎంబీఏ, ఎంసీఏ, డిప్లమా వంటి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు టీసీలు, మార్క్ మెమోస్, ఇతర పత్రాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని జేఎన్టీయూ రిజిస్ట్రార్ కిష్టయ్యకు ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమర్ యాదవ్ మాట్లాడుతూ.. జేఎన్టీయూ అనుగుణంగా 79 ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్నాయని వాటిలో చదువులు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యర్థిం చాలంటే కచ్చితంగా టీసీ, మార్కుమేమో ఇతర పత్రాలు సమర్పియాల్సి ఉంటుంది.

విద్యార్థులు వెళ్లి మీ విద్యాసంస్థలో మా విద్య పూర్తయింది, మరొక విద్యాసంస్థలు చేరడానికి టీసీలు ఇతర పత్రాలు కావాలని అడగగా ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు విడుదల కాలేదని మీ సొంత డబ్బులు కట్టి మీకు కావాల్సిన పత్రాలు తీసుకెళ్లాలని వెళ్లాలని చెబుతున్నారు. బడుగు బలహీన వర్గాలకు పేద విద్యార్థులు డబ్బులు కట్టలేక ఇబ్బందులు గురవుతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అలాంటి విద్యాసంస్థలైన అన్నమాచార్య, పీవీకేకే, ఎస్ఆర్ఐటీ, అనంత లక్ష్మి, ఎస్వి, ఎస్ఎస్‌బిఎన్, జేఎన్టీయూ, ఎస్‌కేయు, ఎస్‌విఐటి, బాలాజీ ఫార్మసి వంటి విద్యాసంస్థలు ప్రభ్నుత్వ ఫీజులు చెల్లిస్తామని హామీలు ఇచ్చిన టీసీలు, మార్క్స్ మెమోస్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు టిసి పత్రాలు ఇవ్వకుంటే ఉన్నత విద్య అందని ద్రాక్ష లాగా తయారవుతుందన్నారు. బిల్డింగ్ ఫీజు, ల్యాబ్ ఫీజ్, డొనేషన్ల పేరుతో అక్రమంగా ఫీజులు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య స్పందిస్తూ అలాంటి ఇంజనీరింగ్ కళాశాలకు విద్యార్థులకు కావలసిన పత్రాలు ఇవ్వాలని సర్కులర్ రిలీజ్ చేశామని ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తే కళాశాల గుర్తింపు రద్దు చేస్తామని తెలిపారు.

12వ తేదీ జరిగే ముగింపు సభకు వేలాదిగా తరలిరండి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముగింపు సభ పోస్టర్ విడుదల

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన ముగింపు సభ జయప్రదం చేయాలని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ..

రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా లోని ఇచ్ఛాపురం నుంచి అనంత పురం వరకు 23 రోజులపాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రతి జిల్లాలో సభలో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థులను కలుసుకొని రాష్ట్రవ్యా ప్తంగా పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని ఈనెల 11వ తేదీన అనంతపురం నగరానికి బస్సు రావడం జరుగుతుందన్నారు. 11వ తేదీ అనంతపురం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించి 12వ తేదీ సప్తగిరి సర్కిల్ నందు వేలాది మంది విద్యార్థులతో భారీ ముగింపు సభ ఏర్పాటు చేయడం జరి గింద న్నారు. ఈ ముగింపు సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ రాష్ట్ర నా యకత్వం పాల్గొంటారని తెలి పారు. ఈ బహిరంగ సభకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరా వాలని విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమామహేష్, నాయకులు నాని, సుమన్, బా బ్జాన్, అఫన్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నల్లమల సాగర్ బాబు గారి యూటర్న్
- రాయలసీమకు ఒరిగేది ఏమీ లేదు..!

అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

పోలవరం బనకచర్ల నుండి యు టర్న్ తీసుకొని, పోలవరం నల్లమల సాగర్ నిర్ణయంతో తన మిత్రుడు పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం పోలవరం డిపిఆర్‌ను మార్చి, మళ్లీ అనుమతి తీసుకోవాలన్న వాదనకు బలాన్ని చేకూర్చి పోలవరం ఎత్తు తగ్గించడం, తద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కలుగజేయడం, తమ గుత్తేదారులకు దోచిపెట్టడం అనే తమ స్వలాభాలు, స్వామి భక్తి తప్ప ఈ ప్రాజెక్టుతో రాయలసీమకు ఒరిగిందేమీ లేదని "వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి రమణ పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రాయలసీమను సస్యశ్యామలం చేయడమే వీరి అభిమతమైతే, గోదావరి నీళ్లు తక్షణం తీసుకురావాల్సిన అవసరం లేదు. అతి తక్కువ ఖర్చుతో రాయలసీమ మీదుగా వెళుతూ సముద్రం పాలవుతున్న కృష్ణ, తుంగభద్ర నీటిని నిలుపుకుంటే చాలు అన్నారు. అందులకు రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పోలవరం, బనకచర్ల అని పోలవరం నల్లమల సాగర్ అంటూ అటు తమ గుత్తేదారులకు ఇటు పొరుగు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూర్చడం తప్ప రాయలసీమకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 58 వేల కోట్లు ఖర్చు అవుతుందని చెబుతున్నారు. అదే డబ్బు రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేయడానికి ఖర్చుపె డితే, రాయలసీమ సస్యశ్యా మలమై రాష్ట్రానికి ఎంతో ప్రయో జనం చేకూరుతుం దన్నారు. ఈ ప్రతిపాదనలన్నీ రాయల సీమకు నీళ్లు తీసుకురావడానికి కాదు, ఈ పేరు మీదుగా రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను గాలికి వదిలేయ డానికి, తాము ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను పక్కదారి పట్టించడానికే. ఇలాంటి అభివృద్ధి కేంద్రీకరణ పనుల వల్లనే ప్రత్యేక రాయలసీమ నినాదం బలపడుతుందని కెవి.రమణ పేర్కొన్నారు.

కానిస్టేబుళ్ల శిక్షణ వెంటనే ప్రారంభించాలి
- అనంతపురం ఎఐవైఎఫ్ జిల్లా సమితి నేతలు డిమాండ్

వినతిపత్రం అందజేస్తున్న ఎఐవైఎఫ్ జిల్లా సమితి నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

అఖిల భారత యువజన సమాఖ్య-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి రాష్ట్రవ్యా ప్తంగా 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ తక్షణమే ప్రారంభి ంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమవారం ఆ సంఘం నేతలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ..2022 నవంబరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. తదనం తరం ప్రిలిమినరీ, ఫిజికల్ టెస్టులు, మెయిన్స్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి, తుది ఫలితాలు ప్రకటించారు. నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ శిక్షణ ప్రారంభం కాలేదన్నారు. శిక్షణ ప్రారంభంలో జరిగిన అనవసర ఆలస్యానికి బాధ్యత వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలనీ కోరారు. జిల్లా అధ్యక్షులు కోట్రె ష్ మాట్లాడుతూ.. భవిష్య త్తు లో ప్రభుత్వ నియామక ప్రక్రి యలకు స్పష్టమైన సమయ పట్టిక రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, ఏఐవైఎఫ్ అనంతపు రం ఏఐవైఎఫ్ జిల్లా ఉపా అధ్ య క్షులు కార్యదర్శులు దేవ. ధను జయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

రైతు సేవా కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పండిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాల యం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం తహశీల్దారు శేషారెడ్డికి, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వే ష్‌కుమార్‌కు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. వేరుశ నగ పంటను క్వింటాల్ 10వేలతో కొనుగోలు చేయాలని, మొక్క జొన్న 2,500లతో కొనుగోలు చేయాలని, పత్తి క్వింటాల్ 12వేలతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఖరీఫ్‌లో అనేక రకాలైన పంట లు సాగు చేయడంజరిగిందని, అయితే పంటలు పూర్తి అయ్యాక ధర లు పతనం అయింద న్నారు. సాగు ఖర్చు పెరిగి దిగుబడి తగ్గి రైతు తీవ్ర ంగా నష్టపోతు న్నారని, నెల క్రితం 2,300 ఉన్న మొక్కజొన్న నేడు 1700 లకు రావడం రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి రైతులకు ప్రకటించిన మద్దతు ధరకు కనీసం 30 శాతం బోనస్‌తో రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మం డల కార్యదర్శి మధు యాదవ్, మండల సహాయ కార్య దర్శిలు చేనేతమధు, చికెన్ బాషా, సీని యర్ నాయ కులు నారప్ప, ఓబుళపతి, రామసుబ్బారెడ్డి, రూప్లా నాయక్, నారాయణస్వామి, ప్రభాకర, అజయ్, కుళ్లాయిస్వామి, రవిరెడ్డి, వెంకటేష్ నాయక్, శ్రీనివాసులు, రమణ య్య, బాషా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో అభివృద్ధికి పాటుపడాలి

గర్భణీలను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి.

గర్భణీలకు అన్నదానం చేస్తున్న తహశీల్దార్ షర్మిల, డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి.

పామిడి, నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ సేవా కార్యక్ర మాలతో ముందుకు సాగుతూ అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని తహశీల్దార్ షర్మిల పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వైద్యసేవల కోసం వచ్చిన గర్భణీలకు సోమవారం మాల మహానాడు ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ షర్మిల మాట్లాడుతూ అన్నదానం మహాపుణ్యకార్యం అన్నారు. సంపాదన శాశ్వతం కాదని జీవితాన్ని సంతోషంగా గడపటం ముఖ్యమని తెలిపారు. డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ గర్భణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆర్యోగ్యవంతమైన జీవితాన్ని పొందుతారని తెలిపారు. వైద్యసేవల కోసం సిహెచ్‌సీకి వస్తున్న గర్భణీలకు మాల మహానాడు వారు అన్నదానం చేస్తుండటం అభినందించదగ్గ విషయం అన్నారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాద్యక్షులు మొలక బాలరామాంజనేయులు మాట్లాడుతూ జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత నిరుపేదలను ఆదుకోవటానికి వినియోగిస్తే మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుం దన్నారు.. ఈకార్య క్రమంలో సిహెచ్‌సీ హెడ్‌నర్స్ శివకుమారి, ఫార్మాసిస్ట్ సుధారాణి, మాల మహానాడు జిల్లా ఉపాద్య క్షులు రామాంజనేయులు, గర్భణీలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల వ్యతిరేకంగా పోస్టర్ విడుదల

ప్రజా ఉద్యమం పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెల 12న చేపట్టిన ప్రజా ఉద్యమం కార్యక్రమం జయప్ర దం చేయాలని కోరుతూ సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయం లో నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,పార్టీ కమిటీ సభ్యులు నాయకులతో కలసి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి మాట్లడు తూ ఈ నెల 12న తలపెట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి మండలం నుండి అదిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు శింగనమల నియోజకవర్గం మహి ళా అధ్యక్షులు గ్రామ సర్పంచు పార్వతి,వైసీపీ నాయకులు పూల నారాయణస్వామి,మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య,అన్నేరి ఆదినారాయణ, బుల్లే రాజా,పూల రంగా, శేషానందరెడ్డి,అంకేనరేష్,నిమ్మల భాస్కర్,పూల రవి,రోటరీపురం నాగ,పవన్‌సాయి,సత్తి తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

మొక్కలు నాటుతున్న కే ప్రమోద్ కుమార్ రెడ్డి, శ్రీ కే జనార్దన రావు

అనంతపురం కల్చరల్, నవంబర్ 10 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, డిఎఫ్ఎస్ ఆదేశానుసారం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌ప్రాంతీయ కార్యాలయం అనంతపురం ఆధ్వర్యంలో 10.11.2025 తేదీన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా మొక్కలు నాటు కార్యక్రమాన్ని అనంతపురంలోని స్థానిక కెఎస్ఆర్ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ లో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శ్రీ కే ప్రమోద్ కుమార్ రెడ్డి గారు మరియు జనరల్ మేనేజర్ శ్రీ కే జనార్దన రావు గారు పాల్గొనడం జరిగింది.కాలేజ్ ప్రాంగ ణంలో మొక్కలు నాటేకార్యక్రమం జరిగిన తర్వాత చైర్మన్ గారు విద్యార్థుల తో కాసేపు ముచ్చటించడం జరిగింది.స్థానిక జిల్లాపరిషద్ ఆఫీసు ప్రాంగణం లో జరిగిన బ్రాంచ్ మేనేజర్ల రివ్యూ మీటింగ్ లో చైర్మన్ గారు మాట్లాడుతూ బాంకు అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, దేశం లోనే అగ్రగామి బ్యాంకు గా నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమం తర్వాత ఋణ గ్రహీతలకు వాహనాలు అందచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీమతి. పి. శ్రీదేవి గారు, కాలేజీ ప్రిన్సిపల్ శ్రీమతి కే. నాగరత్నమ్మ గారు, విళీళీ శి.వీ శ్రీ సి. వేణుగోపాల్ గారు, బ్యాంకు చీఫ్ మేనేజర్లు, సీనియర్ మేనేజర్లు, అనంతపురంలోని బ్యాంక్ శాఖల సిబ్బంది, రీజనల్ ఆఫీసు సిబ్బంది మరియు కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీతాళికేరప్ప స్వామి పడిపూజ, ఊరేగింపు

శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త

మండలపరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో కురబల (బ్యాళ్లవారి ఆరాధ్య దైవం) కార్తిక మాసం సందర్భంగా తాళికేరప్ప స్వామికి పడిపూజ, ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

బహిరంగ ప్రకటన

శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలం హేమావతి గ్రామం శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు 04-12-2025న లక్ష దీపోత్సవం సందర్భంగా ఈ క్రింద తెలిపిన పనులకు కొటేషన్స్ కోరడమైనది. అచ్చుపనులు, లైటింగ్ డెకరేషన్, క్యూలైన్ ఏర్పాట్లు, నీటి సరఫరా, దీపాంతులు, ఒత్తులు, ప్రసాద సరుకులు సరఫరా చేయుట, వస్త్రములు, సప్లయర్,

04ATP10_04ATP10.qxd 10-11-2025 PM 11:05 Page 1

మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేసింది జగన్ ప్రభుత్వమే

- టిడిపి క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు

అనంతపురం, నవంబర్ 10 : ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను నిర్వీర్యం చేసింది గత జగన్ ప్రభుత్వ మేనని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టిడిపి అర్బన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్మించిన ఐదు మెడికల్ కాలేజీలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించాం ని, ఏ ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి మీరు కేటాయిం చలే దని తెలియజేశారు. మెడికల్ కాలేజీలకు అవసరమైన నిధులను పక్కదారి పట్టించాలని, రూ.700 కోట్లు పీజీ మెడికల్ సీట్లో కొరకు ఖర్చు చేయ కుం డా.. దీనివల్ల స్పెషలిస్ట్ డాక్టర్లకు అన్యాయం చేశారన్నారు. జగన్ ముఖ్య మంత్రి కాకముందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోట లేదని, మెడికల్ సీటు పొందిన విద్యార్థి చంద్రబాబు ప్రభు త్వంలో రూ. 15 వేలు ఫీజు చెల్లిస్తే సరిపోయేది అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెంబర్ 107, 108, 133 విడుదల చేసి వీటి ద్వారా 35 సెల్ఫ్ ఫైనాన్స్ 15 ఎన్నారై కోటగా రిజర్వ్ చేశారన్నారు. దీనివల్ల సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబిబిఎస్ సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ఐ సీటుకు రూ.20 లక్షలు ఫీజు నిర్ణయించారని, కన్వీనర్ కోటలో ఉన్న సీట్లలో 50 శాతం ఎంబిబిఎస్ సీట్లను ప్రైవేటీకరించి ంది జగన్ ప్రభుత్వమేనన్నారు. చంద్రబా బు, ఎన్టీఆర్ పాలనలో 28 మెడి కల్ కాలేజ్ స్థాపించారని , 19952004 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున 19 మెడి కల్ కాలే జీలు స్థాపించారని, 20142019 మధ్య నవ్యాంధ్రలో 8 మెడికల్ కాలేజీలు స్థాపించార న్నారు. నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, బర్డ్, టాటా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, అరవింద్ ఐ హాస్పిటల్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఇలాంటి సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్ తెలు గుదేశం పార్టీ స్థాపించిం దన్నారు. మంగళగిరి ఎయి మ్స్ రూ.1618 కోట్లతో నిర్మి ంచారని, జగన్ ప్రభుత్వం వచ్చాక ఎయిమ్స్కు కనీసం వాటర్ పైప్ లై న్ కూడా వేయ లేదన్నారు. అర కొరకుగా నిధులతోనే వైసీపీ ప్రభు త్వం ఐదు మెడికల్ కాలేజీలను కూడా నిర్మించిందని వీటిని గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించాడు.

మాట్లాడుతున్న ఈటె స్వామి దాసు

రాయలసీమ వైతాళికుడు పప్పూరి రామాచార్యులు

బుక్కపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని డైట్ కళాశాలలో సోమవారం తప్పుడు రామాచార్యులు కమిటీ కార్యదర్శి నాగ లింగయ్య ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు పప్పూరి రామాచార్యులు 129 జయ ంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఓబులేసు, శ్రీ సత్య సాయి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల తెలుగు అధ్యాపకులు కుళ్ళాయ ప్పలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, పప్పూరి రామాచా ర్యులును రాయలసీమ వైతాళికుడిగా చెప్పవచ్చన్నారు.

"సాధన" పత్రిక ద్వారా ప్రజలను స్వాతంత్ర సమరా నికి చైతన్య పరచడమే కాకుండా, పరో పకార గుణం, విలువలతో కూడిన విద్య, గ్రంథాలయాలు, కళాశాలల ఆవశ్య కత, పరాయి సంస్కృతిపై వ్యతి రేకత, హాస్యం ఆవశ్యకత ఇలా ఎన్నో రకాల అంశాల నేప థ్యం లో "వదరబోతు" గ్రంథం ద్వారా ప్రజలను చైతన్యపరి చిన గొప్ప వ్యక్తి పప్పూరి రామాచార్యులు అన్నారు. 1947 నుండి 1952 వరకు మున్సిపల్ చైర్మన్ గా, 1952 నుండి 1955 వరకు గ్రంథాల య చైర్మన్గా, 1955 నుండి 1962 వరకు శాసనసభ్య నిగా విధులు నిర్వహిం చారన్నారు. మాజీ రాష్ట్ర పతి నీలం సంజీవరెడ్డికి ట్యూషన్ చెప్పిన ఆయన మేధావిగా, గొప్ప సంఘ సంస్కర్తగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో దాదాపు 40 మంది విద్యార్థులకు ప్రథ మ, ద్వితీయ, తృతీయ బహుమతులను, ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని, నోటు పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నాగ లింగ య్యను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్

విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న దృశ్యం

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన అనంతపురం ప్రభుత్వ పాఠశాల బాలికలు గీత, దీప్తిలకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

అంతరిక్ష శాస్త్రం ప్రపంచ అధ్యయన అవకాశం అనే కార్యశాలకు ఎంపికై అక్కడ సైతం తమ ప్రతిభను చాటి తిరిగి జిల్లాకు విచ్చేసిన విద్యార్థినీలు గీతారెడ్డి, పి.సాయి శ్రీ దీప్తిలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అభినందించారు. ఈనెల ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన అంతరిక్ష శాస్త్రం ప్రపంచ అధ్యయన అవకాశం అనే కార్యశాలకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్థులు చొప్పున మొత్తం 52 మంది విద్యార్థులకు పాల్గొనే అవకా శం కల్పించింది.

వీరిని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర సర్వ శిక్ష ప్రతిని ధులు, ఎంపిక చేసుకున్న ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో విజయ వాడ నుండి ఢిల్లీకి విమాన ప్రయాణం ద్వారా ఈనెల 5వ తేదీన పంపడం జరిగి ంది. ఈ కార్యశాలకు కనేకల్ మండలం హనకనహాల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పుట్లూరు గీతారెడ్డి, రాయ దుర్గం మండలం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.సా యి శ్రీ దీప్తి పాల్గొన్న విషయం విదితమే. ఈ కార్యశాలను పూర్తి చేసుకొని పదవ తేదీన అనంతపురం చేరుకున్న ఈ చిన్నారులు జిల్లా కలెక్టర్ ఓ.ఆన ంద్ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద చిన్నారులతో ఢిల్లీ అంతరిక్ష కార్యశాల పర్యటన విషయాలను అడిగి తెలుసు కున్నారు. ఢిల్లీలో ఇండో-రష్యా అంతరిక్ష సహకారం అనే అం శం మీద నిర్వహించిన పోస్ట ర్ పెయింటింగ్ విభాగంలో జాతీ య స్థా యిలో ప్రథమ స్థానంలో నిలి చిన హనకనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థిని పు ట్లూరు గీతారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో జిల్లాకు ఆంధ్రప్రదేశ్కు పేరు తెచ్చే విధంగా మరెన్నో విజయాలు సాధించా ల ని ఇద్దరి వి ద్యార్థినులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అడిష నల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజా, ఇన్చార్జ్ డిఈఓ మల్లారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి బాల మురళి, కనేకల్ మండల విద్యాధికారి భవాని శంకర్, హెడ్మాస్టర్లు వేణుగోపాల్, జయప్రద, గీతారెడ్డి మార్గదర్శక ఉపాధ్యా యులు మేడాప్రసాద్, సర్వ శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి చంద్రశేఖ ర్, సైన్సు ఉపాధ్యాయులు చంద్రమునయ్య, గంగాభవాని, విద్యార్థిని దీప్తి తండ్రి రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థినీలను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ప్రారంభం

- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి, ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకును ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు, చిన్న వ్యాపారస్తులు, ప్రజలకు యాజమాన్యం తక్కువ వడ్డీలకు రుణాలు ఇవ్వాలని కోరారు. ఆర్బిఐ నిబంధనల ప్రకారం బ్యాంకును నిర్వహిస్తూ మంచి పేరు ప్రఖ్యా తలు గడించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యేలు కొట్రికే మధుసూదన్గుప్తా, జితేంద్రగౌడ్, మండల ఇన్చార్జ్ గుమ్మ నూరు నారాయణస్వామి, బ్యాంకు చైర్మన్ ఎస్.అబ్దుల్జిలాని, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, మం డల కన్వీనర్ రామన్నచౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, బండారు ఆనంద్, మున్సిపల్ కౌన్సెల్ మెంబర్ న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, నాయకులు అంజి, హనుమంతు, ఫజు లు, మాతృనాయక్, మల్లి కార్జున, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకును ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

గుంతకల్ రైల్వే డివిజన్ అభివృద్ధి పనులకు సహకరిస్తాం..

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

గుంతకల్ రైల్వే నవంబర్ 10 ప్రభాతవార్త :

గుంతకల్ పట్టణంలోని రైల్వే డివిజన్ కార్యాలయంలో డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సి.ఎస్. గుప్తా గారు స్థానిక శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారితో కలిసి సమావేశంలో పాల్గొన్నాను. ఈ సందర్భంగా గుం తకల్ రైల్వే డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రైల్వే స్టాపింగ్స్, అండర్ బ్రిడ్జ్లు, రైల్వే ప్రాజెక్టులు, బడ్జెట్ కేటాయింపులు, మరియు ప్రజలకు అవసరమైన రైల్వే సౌకర్యాల వంటి అనేక అంశాలపై సవివరంగా చర్చించారు. రైల్వే పనులు వేగంగా పూర్తయ్యేలా, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు త్వరితగతిన అందించేలా సహకరించాలని డిఆర్ఎం గారిని కోరారు.గుంతకల్ రైల్వే డివిజన్ అభివృద్ధి దిశగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.రైల్వే అభివృద్ధి అనేది ప్రాంతీయ ప్రగతికి నేరుగా సంబంధించిన అంశం. రవాణా సౌకర్యాలు మెరుగుపడితే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి, వ్యాపారాలు అభివృద్ధి చెందు తాయి. అందుకే గుంతకల్ రైల్వే డివిజన్ మరింత పురో గతి సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వ మద్దతు కూడా పొంద ేందుకు కృషి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గుమ్మనూరు జయరాం గారు, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్ యక్షురాలు పత్తి హిమ విందు , డి ఆర్సి మెంబర్ శ్రీ శివప్రసాద్ గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్ డిఆర్ఎంతో చర్చిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ధర్మవరం ఐసీడీఎస్ లో ఆగని వర్గపోరు...!

- రెండు మెమోలు ఇచ్చిన ఉన్నతాధికారులు...? వ్యతిరేక వర్గంపై

- అధికార ప్రయోగాలు ప్రారంభించిన ఆ అవినీతి అధికారిణి...!

ధర్మవరం, నవంబర్ 10 (ప్రభాతవార్త)

ధర్మవరం మహిళా శిశు సంక్షేమ శాఖలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఏ స్థాయికి చేరిందంటే ఏకంగా ఆర్జేడీ ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించి విచారణ నిర్వహించి వెళ్లినా ఐసిడిఎస్ అధికారిణి, ఆ కార్యా లయ సిబ్బంది గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయి.అధికారిణి అవినీ తిని వ్యతిరేకిస్తున్న వర్గం ఒకవైపు, అధికారిణికి అనుకూలంగా పనిచేస్తున్న వర్గం మరోవైపు రెండు గ్రూపులుగా ఏర్పడి ఇటీవల కాలంలో తరచూ ఐసిడి ఎస్ కార్యాలయ పరువును పత్రికలకు ఎక్కిస్తున్నట్టు స్పష్టం అవుతోంది. ఇది చాలదన్నట్టు శ్రీ సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారాణికి స్థానికంగా ఉన్న కొందరు రాజకీయ నాయకులతో ఒత్తిడి తీసుకు వస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అవినీతి అధికారిణి వ్యవహారం అవగా హన లేని కొందరు కూటమి నాయకులు జిల్లా పిడికి ఫోన్లు చేసి గత ప్రభు త్వ హయాం నుండి పనిచేస్తున్న ఐసిడిఎస్ అవినీతి అధికారిణికే తమ మద్దతు అన్నట్టు వ్యవహరిస్తున్నట్టు జిల్లా కార్యాలయ సిబ్బంది ద్వారా తెలుస్తోంది. ఇదంతా ఒక ఎత్తయితే ఈ మేడంగారి అవినీతి మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ధర్మవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 23 మినీ అంగన్వాడీ సెంటర్లను అప్ గ్రేడ్ చేస్తూ వచ్చిన జీవోను అడ్డంపెట్టుకుని ఇప్పటికే ఓ అంగన్వాడి యూనియన్ నాయకురాలి ద్వారా ప్రతి మినీ అంగన్వాడి కార్యకర్తను వ్యక్తిగతంగా కలవమని పిలిపించి ఒక్కో సెంటర్ అప్ గ్రేడ్ చేస్తే వారికి పెరిగే సౌకర్యాల గురించి, పెరిగే జీతం గురించి, తెలియజేసి ఒక్కో మినీ అంగన్వాడి కార్యకర్త నుండి లక్ష రూపాయల నుండి లక్ష యాభై వేల వరకు బేరం కుదుర్చుకున్నట్టు మేడం గారి వర్గం నుండే సమాచారం తెలుస్తోంది. గతంలో ఓ అంగన్వాడి కార్యకర్త ఉద్యోగానికి రాజీనామా చేసినప్పటికీ ఏడాది పాటు అంగన్వాడీ కార్యకర్తకు సంబంధించిన జీతం పెట్టించి సంబంధిత క్లస్టర్ సూపర్వైజర్ తో కలిసి ఈ అవినీతి అధికారినణి చెరిసగం వాటాలు పంచుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం లో ఉన్నతాధికారుల ద్వారా మెమో కూడా పొందిన ఘనత ఈ అధికారిణిది. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసి వీరు పంచుకున్న ఆ అంగన్వాడీ కార్యకర్త జీతాన్ని తిరిగి ప్రభుత్వానికి చెందినతిరిగి ప్రభుత్వానికి చెందే విధంగా విధంగా ఆ అధికారిణితో బ్యాంకులో జమ చేయించినట్టు ఓచర్లు కూడా జిల్లా పీడీ కార్యాలయానికి ఆ మేడం గారు పంపారు. ఇంతటితో ఆగలేదు తాజాగా ఆర్జెడి విచారణకు వచ్చి వెళ్లిన తర్వాత కూడా ఇటీవల మృతి చెందిన ఓ అంగన్వాడీ కార్యకర్త జీతం కూడా తిరిగి పెట్టించి వాటాలు పంచుకున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన జిల్లా పిడి ఈ అవినీతి మేడం గారిని మందలించడంతోపాటు మరో మెమో కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా ఈ అవినీతి అధికారిణిపై చర్యలు తీసుకోవడానికి మీన మేషాలు లెక్కిస్తున్నారు ఐసిడిఎస్ ఉన్నతాధికారులు. వరుసగా పత్రికల్లో కథనాలు వస్తున్నా ఉన్నతాధికారులు తనిఖీలు విచారణలు చేసిన ధర్మవరం ఐసిడిఎస్ శాఖల్లోని అధికారుల తీరులో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. ఆ అధికారిపై అనేక విమర్శలు వచ్చినా సిడీపీఓ తీరుపై ఏమాత్రం మార్పు లేదు. కుక్క తోక వంకర అన్నట్టుగా పనిలో అదేతంతు కొనసాగు తోంది. గత నెల రోజుల క్రితం ఓక మెమొ జారీ చేసిన ఆమె అదే పని రెండవ సారి చేసింది అంటే ఆమె వైఖరి ఇట్టే అర్థమవుతోంది. ఇంతక మునుపు ఐసిడీఎస్ పి.డి మరణించిన ఒక అంగన్వాడీ కార్యకర్త మరణించిన వరుసగా 6 నెలలు జీతం డ్రా చేయడంతో మెమె జారీచేసారు. అయితే కొత్త ఐసిడీఎస్ పి.డి వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే అదే పని చేసి రెండవ మెమో తీసుకుంది. ఇంత నిర్లక్ష్యంగా ఆ అధికారి వైఖరి ఉండడంతో ఉన్నతాధికారుల ఆమె లేక్కచేయకుండా ఉందని తెలుస్తోంది.ఇప్పటికైనా విచారణ నిర్వహించి ఈ అవినీతి అధికారిణిపై చర్యలు తీసుకోవాలని ధర్మవరం ప్రజలు కోరుకుంటున్నారు.

ఖురాస్ జాతీయస్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థి ఎంపిక

ధర్మవరంటౌన్, నవంబరు 10 ప్రభాతవార్త

అనంతపురం సమీపంలోని గొల్లపల్లి మాంటిసోరి పాఠశా లలో ఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి కురా స్ పోటీల్లో ధర్మవరం విద్యార్థి సింధు ప్రతిభ కనబరచి జాతీ యస్థాయి కురాస్ పోటీ లకు ఎంపికైనట్టు జీవీఈ జడ్పీ బాలి కల ఉన్నతపాఠశాల హెచ్ ఎం సుమన తెలిపారు. పాఠశా లలో 8వతరగతి చదువుతున్న సింధు అండర్14 మైనస్ 32 కేజీ విభాగంలో ప్రతిభను కనబరచి బంగారు పతకం సాధించి ఉత్తరప్రదేశ్ లో డిసెంబ రు 15 నుంచి 18వతేదీ వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణ మన్నారు. దీంతో ఆ విద్యార్థినిని హెచ్ఎంతోపాటు పీఈ టీ స్వ రూప, సరళ, కోచ్లు ఇనా యాత్ బాషా, నవ్యశ్రీలు అభినందించారు.

ఎంపికైన విద్యార్థిని అబినందిస్తున్న పాఠశాల హెచ్ఎం, కోచ్

మీడియా రిలేషన్స్ పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి

2026-27 రెండేళ్ళ కాలానికి అక్రిడిటేషన్లు జారీ

మీడియా సంస్థల నుండి ధరఖాస్తులు ఆహ్వానం

అనం తపురం కలెక్టరేట్ నవంబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలి స్టులకు 20262027 రెండేళ్ళ కాలపరి మతితో కూడిన అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి మీడియా రిలేషన్స్ పోర్టల్(వైబ్ సైట్)ను సోమ వారం సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థ సారథి లాంచనంగా ప్రారంభించారు. ఈమేరకు ఎపి సచివాలయం ప్రచార విభాగంలో జరిగిన మీడియా సమావేశంలో మీడియా రిలేషన్స్ వెబ్ సైట్ ను సమాచారశాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాథన్ తోకలిసి ప్రారంభించారు.గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈనెల 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో రానున్న 20262027 రెండేళ్ల కాలానికి నూతన అక్రిడిటేషన్లు జారీకి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోంది.రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అక్రిడిటేషన్లకై అర్హులైన మీడియా ప్రతినిధులు అందరూ ఈపోర్టల్లో ధరఖాస్తు చేసుకోవ చ్చును.ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో కూడా ఈవైబ్ సైట్ ద్వారా తెల్సుకోవ చ్చును. ఈపోర్టల్ లో ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం ప్రత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు.

అక్రిడేషన్ లపై సమావేశం నిర్వహించిన మంత్రి పార్థసారథి

పిపిపి విధానాన్ని రద్దు చేసే వరకు వైసిపి పోరాడుతుంది

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన పిపిపి విధానాన్ని రద్దు చేసే వరకు వైసిపి పోరాడుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్కళాశాలలు పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించడాన్ని నిరసిస్తూ వైసిపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల కార్యక్రమంలోభాగంగా నగరంలోని టవర్క్లాక్ వద్ద జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్నాయక్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమా న్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకా లను చేపట్టారు. అనంతరం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్య మంత్రి వైఎస్.జగ న్మోహన్రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువచేయాలన్న ఆకాంక్షతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కోవిడ్ విపత్తు అనంతరం 17మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రారంభించి 5 కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. మరో రెండు కళాశాలలను పూర్తి చేసి మరో పది కళాశాలలను 30 నుంచి 70 శాతం పూర్తి చేశారన్నారు. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైఎస్.జగన్మో హన్రెడ్డిపై కక్ష, అసూయతో 17 కళా శాలలను పిపిపి విధా నంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయ త్నం చేస్తోందని విమర్శి ంచారు. ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు తన అనునాయులకు, బినా మీలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధా నంలో కట్టబెడుతున్నా రని, వైసిపి దీనికి వ్యతి రేకంగా పోరాడుతోందన్నా రు. ప్రజల వద్దకు ప్రభుత్వ విధానాన్ని తీసుకెళ్లి ప్రజా మద్దతుతో దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రభుత్వ మెడలు వంచి పిపిపి విధానాన్ని వైసిపి రద్దు చేయి స్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్ర మంలో జడ్పిప చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయ ర్ మహ్మద్ వసీం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూ రు శ్రీనివాస్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి ప్రకాష్రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, వైసిపి సీనియర్నేత అనంత చంద్రారెడ్డి, గౌస్బేగ్, ఎస్టీ సెల్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జల శివయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

స్కానింగ్ కేంద్రాలపై గట్టి నిఘా చర్యలు తీసుకోవాలి...జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 10 ప్రభాతవార్త గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా క్షేత్రస్థాయిలోఅమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పి.సి , ఎన్ డి టి యాక్ట్ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రిఎట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోప్రస్తుతం ఉన్న 185 స్కానింగ్ సెంటర్ పని తీరు పై గట్టి నిఘాచర్యలు తీసుకోవాలని ఆదేశించ ారు.ముఖ్యంగా బాల్య వివాహాలపై అవగాహనతోపాటులింగనిర్ధారణ నేర మనీ తెలియజేస్తూ విస్తృతంగా ప్రజల్లోఅవగాహన కార్యక్రమాలు కల్పిం చాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలోనిఆరోగ్యశాఖ సిబ్బంది ,పోలీసు, న్యాయశాఖ అధికారులు,మరియుస్వచ్ఛందసేవాసంస్థలు, సమన్వ యంతో పని చేయాలని గర్భస్థలింగ నిర్ధారణ గురించి సమాచారం అందించాల న్నారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర గట్టి నిఘా ఉంచి చట్టాన్ని అతిక్ర మించి లింగ నిర్ధారణ చేసే ఆయా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్కానింగ్ కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలో ఉల్లంఘిం చినట్లు తనిఖీలలో రుజువైతే ప్రభుత్వ నియమ నిబంధన మేరకు కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఏ ఆడపిల్ల కూడా పుట్టకముందే చనిపోకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, గంజాయి డ్రగ్స్ నివారణఎం తోముఖ్యమైనవని అలాగేచట్టరీత్యాలింగనిర్ధారణ చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా సరిహ